56

# దేవుడు దీపాలను ఆర్పివేసినప్పుడు

## (18:1-24)

"ఊహా శక్తి యొక్క సాహిత్య విజయం" అని ప్రకటన 17, 18 అధ్యాయాలను Bruce Metzger వర్ణించాడు.[1] ప్రకటన 18వ అధ్యాయం "ప్రకటన గొప్ప అధ్యాయాలలో ఒకటైయున్నదని, ఈ అధ్యాయము గంభీరమైన, రమ్యమైన, భయంకరమైన, ఉద్రేకము కలిగించెడు పద్యమైయుంది, దీన్ని బిగ్గరగా చదువు"[2] అని Daniel Russell అన్నాడు.

పాత నిబంధనలో నీనెవె (జెఫన్యా 2), ఎదోము (యెషయా 34), మరియు ఇశ్రాయేలు (ఆమోసు 5) మీద నాశనపు ప్రకటనల మోడల్‌ల్లో 18వ అధ్యాయపు సందేశం ఉంది. బబులోను, తూరుల పతనాలకు సంబంధించిన సమాధి విలాపాలను ప్రత్యేకంగా ఈ లేఖన భాగం గుర్తుచేస్తుంది (యెషయా 13; 14; 21; యిర్మీయా 50; 51; యెహెజ్కేలు 26; 27). పాత నిబంధన భాష ఉపయోగించడమనే గళం ఈ అధ్యాయానికి పెట్టబడింది; కాని, ఎక్కువ ప్రాముఖ్యమైనది, పాత నిబంధనలో దేవుడు ఎలా చెప్పాడో ఆలాగే నెరవేర్చబడిన సంగతి మొదటి శతాబ్దపు క్రైస్తవులకు గుర్తు చేయబడింది. ఆ విధంగా, బబులోను (అంటే, రోము) కూలిపోతుందని దేవుడు తిరిగి అభయమిచ్చాడంటే, అది కూలిపోతుంది.

18వ అధ్యాయానికి మూడు భాగాలున్నాయి (1–8 వచనాలు, 9–19 వచనాలు, 20–24 వచనాలు), అందులో ప్రతిదీ బబులోను కూలిపోతుందనే చర్చనీయాంశం మీదనే కేంద్రీకరించబడింది. ఎక్కువగా నన్ను తాకింది ఏమంటే, విసర్జింపబడిన పట్టణపు దృశ్యాలే – అవి వెంటాడాయి: నరులకు అది యికను నివాసమైయుండదు (22, 23 వచనాలు), అది ప్రతి పక్షికి ఉనికిపట్టు ఔతుంది (2 వ.). "దీపపు వెలుగు నీలో ఇకను ప్రకాశింపనే ప్రకాశింపదని" బబులోనును గూర్చి చెప్పబడింది (23ఎ వ.). ఒకప్పుడు అతిశయించిన పట్టణంలో అంధకారమును, ఒంటరితనమును ఏలుబడి చేయును.

మూడు భాగాలను ఏకముగా కలిపి పాపపు ఫలితాలను నొక్కి చెప్పడానికి "దేవుడు దీపాలను ఆర్పివేసినప్పుడు" అనేదాన్ని గూర్చి మాట్లాడతాను. వివరాలపై కొంత సమయాన్ని గడుపుతాం, కాని వివరాలు వాక్య భాగానికి ప్రాముఖ్యమైనవి కావు. Michael Wilcock నొక్కి చెప్పినట్లు, అర్థాన్ని గ్రహించడంకంటె అపాయ సూచనను గ్రహించుట ఎక్కువ ప్రాముఖ్యం.[3]

## దీపాలు తప్పక ఆరిపోతాయి (18:1-8)

దేవుడు దీపాలు ఆర్పివేసినప్పుడు దీపాలు తప్పక ఆరిపోతాయి.

**ప్రకటన (1-3 వచనాలు)**

యోహాను యిలా ప్రారంభించాడు, "అటుతరువాత మహాధికారముగల[4] వేరొక దూత పరలోకమునుండి దిగివచ్చుట చూచితిని. అతని మహిమచేత భూమి ప్రకాశించెను" (1 వ.). ఈ దూత దేవుని అధికారముచే నింపబడి ఆయన మహిమచే[5] ప్రకాశించుచు వచ్చాడు. అతడు "గొప్ప స్వరముతో ఆర్భటించి" యిట్లనెను – "మహాబబులోను కూలిపోయెను కూలిపోయెను!" (2ఎ వ.).[6] ఈ తీర్పు ముందుగనే ప్రకటింపబడింది (14:8); ఇప్పుడు ఆ తీర్పు జరుగనైయుంది.

ఈ సంభవం యింతకు ముందే జరిగినట్టు భూతకాలాన్ని దూత ఉపయోగించాడు. "బహుగా కదులుతున్న అధ్యాయాలను యోహాను వ్రాస్తున్నప్పుడు ... రోము యింకను బాగా సజీవంగానే ఉంది, యింకను వివాదములేని ఆధిపత్యాన్ని అనుభవిస్తుంది, తగ్గిపోని గౌరవాన్ని పొందుతుంది."[7] తీర్పు తొలిగా దేవుని మనస్సులో చోటు చేసికొంటుంది. దేవునికి సంబంధించినంతమట్టుకు, బబులోను పతనం సాధింపబడిన వాస్తవం.[8]

బబులోను పతనం యొక్క వర్ణన దుఃఖపూరితమైనది: "అది దయ్యములకు నివాస స్థలమును,[9] ప్రతి అపవిత్రాత్మకు ఉనికిపట్టును, అపవిత్రమును అసహ్యమునైన[10] ప్రతి పక్షికి ఉనికిపట్టును ఆయెను" (2బి వ.).[11] దృశ్యము విడిచిపెట్టబడిన పట్టణము, శిథిలావస్థలోనికి కూలిపోయి అసహ్యమైన జీవులకు ఉనికిపట్టు అయ్యింది.

"దయ్యములు," "ప్రతి అపవిత్రాత్మ" అనే పదాలకు సంబంధించి, "క్రొత్త నిబంధన భావమేమంటే, సన్మార్గమునుండి తొలిగింపబడిన ఆరాధన, విగ్రహ పూజకు సంబంధించిన" మతముల ఆచరణ.[12] (1 కొరింథీయులకు 10:20 చూడు.) దూత యొక్క సింబాలిజంలో, "తమ ఏలుబడిలోనుండి బహిష్కరింపబడిన అన్య దేవతలు ఒకప్పుడు వాటి అధికారం సర్వోత్కృష్టమైయుండెనో వాటి శిథిలాలలో సౌఖ్యము లేకయే పలుమార్లు తిరుగుతూ ఉంటాయి."[13]

కూలపోయిన బబులోనులో "అపవిత్రమును, అసహ్యమునైన" ప్రతి పక్షి జీవిస్తుంటుంది. ఈలాటి అలంకార వర్ణనకు మనలో అనేకులు సంబంధం కలిగి యుండవచ్చు. పడిపోయిన శిథిలమైపోయిన కట్టడాలను మనం చూచియుండవచ్చు, యిప్పుడు అవి పక్షులకు యితర అడవి జీవులకు ఉనికిపట్టయినట్టు కన్పిస్తాయి (వాటిలో కొన్నింటిని చీకటిలో కలిసికొనడానికి యిష్టపడము).

బబులోను శిథిలాల యొక్క వర్ణనను ఆనాటి సగటు పౌరులు గ్రహించగలిగి యుంటారు. "ప్రాచీన మిడిల్ ఈస్ట్‌లో నివసించే జనులు ముంచుకొస్తున్న ఎడారితో – దాని గాలులు ఊడ్చుకొని వచ్చే యిసుకతో కొనసాగిన పోరాటం చేస్తూ ఉండేవారు. విడిచిపెట్టబడిన పట్టణం త్వరలోనే (దయ్యములు) చుట్టివచ్చే చోటుగా మారిపోతుంది."[14] దేవుని వాక్యముతో పరిచయం ఉన్నవారికి, ఈ ప్రయోగం ప్రాముఖ్యతను చేకూర్చి

యుండేదే: ప్రాచీన బబులోను పతనమును గూర్చిన ప్రవచనములో ఆలాటి పదజాలం వినియోగించబడింది (యెషయా 13:19–22), మరియు ఆలాటి ప్రవచనం ఉద్రేకం కలిగించేలా నెరవేర్చబడింది.

> ప్రాచీన కాలపు ప్రధానమైన వినాశనములలో చారిత్రక బబులోను పతనం ఒకటి. ... పారసీకుల, మాదీయుల, పార్తీయుల తరువాత వచ్చిన దండయాత్రలవలన అది మెల్లగా పతనమౌతూ వచ్చింది, క్రీ.శ. మొదటి శతాబ్దంవరకు అది గ్రామంకంటె ఎక్కువయ్యిందిగా లేదు. సారవంతమైన భూమిలో అది కీలకమైన స్థానంలో ఉన్నా, ... అది త్వరలో తన ప్రాముఖ్యతను కోల్పోయి విసర్జింపబడిన శిథిలాలు కుప్పలుగా మారిపోయింది.[15]

ప్రాచీన కాలపు బబులోను ఎంత నిశ్చయంగా కూలిపోయిందో, అంతే నిశ్చయంగా ప్రకటనలోని బబులోను – రోము – కూలిపోతుందని ఆది క్రైస్తవులకు వచనం 2 ప్రకటిస్తుంది.

నాశనమవ్వడానికి ఎందుకు నిర్ణయించబడిందో 3వ వచనం గుర్తుచేస్తుంది. ఎరుకైన మాటలతో దేవదూత ఆరంభించాడు: "ఏలయనగా సమస్తమైన జనములు మోహోద్రేకముతో కూడిన దాని వ్యభిచార మద్యమును[16] త్రాగి పడిపోయిరి, భూరాజులు దానితో వ్యభిచరించిరి" (3ఎ వ.; 14:8; 17:2లను చూడు). రోము యొక్క భక్తిహీనమైన పలుకుబడిని, ప్రత్యేకించి, చక్రవర్తి ఆరాధనకు సంబంధించి.

అప్పుడు దేవదూత ఒక క్రొత్త ఆలోచనను చేర్చాడు: "భూరాజులు దానితో వ్యభిచరించిరి, భూలోకమందలి వర్తకులు దాని సుఖభోగములవలన ధనవంతులైరి"[17] (3బి వ.). "వర్తకుల" ప్రస్తావన యిదే తొలిసారి (15, 23 వచనాలను చూడు) రోముచేత చెరపబడడానికి జనులు ఎందుకు బారులు తీరారో యిది దైవప్రేరేపితమైన వివరణయై ఉంది. "రోము లోకానికి నెమ్మదిని భద్రతను యిచ్చింది, ఈ విధంగా విలాసపు వర్తకము ప్రబలింది దీనితో విస్తారమైన ఐశ్వర్యాన్ని తెచ్చింది."[18] రోముతో వర్తకుల యొక్క భక్తిహీనమైన సంబంధం ధనవంతులయొక్కయు, బలవంతులయొక్కయు బ్యాంకు ఎకౌంట్స్ నింపబడ్డాయి. పౌలు యిలా అన్నాడు, "ధనాపేక్ష సమస్తమైన కీడులకు మూలము" (1 తిమోతి 6:10).

**విన్నపము (4, 5 వచనాలు)**

యోహాను "... ఇంకొక స్వరము పరలోకములోనుండి" రాగా విన్నాడు (4ఎ వ.). ఈ స్వరము దేవుని పక్షంగా పలికింది,[19] ఇందులో రెండు సందేశాలున్నాయి. మొదటిది దేవుని ప్రజలకు: "నా ప్రజలారా, మీరు దాని పాపములలో పాలివారు కాకుండునట్లును, దాని తెగుళ్లలో ఏదియు మీకు ప్రాప్తింపకుండునట్లును దానిని విడిచి రండి. దాని పాపములు ఆకాశమునంటుచున్నవి, దాని నేరములను దేవుడు జ్ఞాపకము చేసికొని యున్నాడు" (4, 5 వచనాలు). తన ప్రజలు నేరుగాను, ప్రత్యేకంగాను ఉండాలని ప్రభువు నిరంతరం కోరుతున్నారు. (2 కొరింథీయులకు 6:17 చూడు.)

**శాసన రీతిని అధికారమివ్వటం (6–9 వచనాలు)**

రెండవ సందేశము దేవుని పగతీర్చుకొను ఏజెంట్లకు:[20] "అది యిచ్చిన ప్రకారము దానికి ఇయ్యుడి; దాని క్రియలచొప్పున దానికి రెట్టింపు చేయుడి; అది కలిపిన పాత్రలో[21] దానికొరకు రెండంతలు కలిపిపెట్టుడి" (6 వ.). "దానికి రెట్టింపు చేయుడి," "దానికొరకు రెండంతలు కలిపిపెట్టుడి" అనే ప్రయోగాలు అది ఎంతగా బాధించిందో దానికి రెండంతలు బాధ యివ్వబడుతుందని దీని భావం కావచ్చు. విత్తుట కోయుట అనే సూత్రంలో తాను విత్తినదానికంటె అధికంగా ఒకడు కోస్తాడు – తాను ఏమి పొందినా రోము దానికి పాత్రమైనదే. ఏదియెలాగున్నా, "రెండంతలకు రెండంతలు అనేది" "పూర్ణమైన ప్రతి క్రియ కన్వెన్షనల్ ఉక్తియై ఉంది"[22] అని I. T. Beckwith సూచించాడు. (యిర్మీయా 16:18; 17:18లను చూడు.) తరువాత వచనం యిలా అంటుంది, "అది తన్నుతాను ఎంతగా గొప్ప చేసికొని సుఖ భోగములను అనుభవించెనో *అంతగా* వేదనను దుఃఖమును దానికి కలుగజేయుడి" (7ఎ వ.).[23] 6వ వచనంలో ఉపయోగింపబడిన పదజాలము ఏమి సూచిస్తుందంటే, కడకు త్రాసు సమముగా తూచబడుతుంది, రోము ఎంతగా యిచ్చిందో అది అంతగా పుచ్చుకొంటుంది (మత్తయి 7:2 చూడు).

"వేదన, దుఃఖమునకు" రోము ఎందుకు పాత్రమైయుంది? ఎందుకంటె "అది తన్నుతాను గొప్ప చేసికొని సుఖభోగములను అనుభవించినందుకు." ఎందుకంటె "అది –నేను రాణినిగా కూర్చుండుదానను, నేను విధవరాలను కాను, దుఃఖము చూడనే చూడనని" తన మనస్సులో అనుకొనెను (7 వ.). అది గర్వముతో నిండుకొని, దేవుని యొక్క అవసరతను ఏ మాత్రమును గుర్తించనిదైయుండింది. "ఈ హేతువును బట్టి" దూత యిలా చెప్పాడు, "ఒక్క దినముననే దాని తెగుళ్లు, అనగా మరణమును,[24] దుఃఖమును, కరవును వచ్చును; … అది అగ్నిచేత బొత్తిగా కాల్చివేయబడును" (8ఎ వ.).

"ఒక్క దినముననే" అనే ప్రయోగానికి, "ఇరవై నాలుగు గంటల కాలము" అని అర్థం కాదు. "ఒక్క దినము" అనేది ఈ అధ్యాయంలో "ఒక్క గడియకు" పర్యాయంగా వాడబడింది (8, 10 వచనాలను పోల్చి చూడు). రోము *శీఘ్రంగా* కూలిపోతుందని[25] స్థిరంగా చెప్పడానికి సింబాలిక్‌గా యిది వినియోగించబడింది.

ప్రకటన వ్రాయబడే కాలంలో రోము యొక్క గాయపరచబడనొల్లని స్థితిని మనస్సులో ఉంచుకొని, "ఇది ఎలా సాధ్యము?" అని మనం అడుగవచ్చు. దూత యొక్క మాటలు జవాబునిస్తాయి. 8బి వచనం యిలా చెప్తుంది, "దానికి తీర్పుతీర్చుచున్న దేవుడైన **ప్రభువు** బలిష్ఠుడు." ఆది భాషలో "బలిష్ఠుడు" అనే పదం విషయాన్ని నొక్కి చెప్పడం కొరకు ముందుకు వస్తుంది: "Because *strong* is the Lord God, the One judging her." తీర్పు తీర్చబడే రోము బలీయమైనదే కావచ్చు (10 వ.), కాని దేవుడు మించిన బలిష్ఠుడు.

## అంధకారము దాచబడనేరదు (18:9-19)

దేవుడే దీపాలను ఆర్పివేసినప్పుడు, అంధకారము మరుగైయుండదు.

మన లేఖన భాగం యొక్క తొలి భాగంలో, రోము "అగ్నిచేత బొత్తిగా కాల్చివేయ బడును" అని దేవదూత తెలిపాడు (8ఎ వ.; 17:16 కూడ చూడు). రెండవ భాగంలో, 9నుండి 19 వచనాలవరకు, సింబాలిజం, ధూమము మరియు అగ్నినుండి, రోము యొక్క నాశనము విలాపమునకు వెనుక నిలిచియుండినట్టు మూడు గ్రూపులుగా తిరిగి చిత్రించి చెప్పబడింది.[26] (పేజీ 33 చూడు.)

**రాజులు (9, 10 వచనాలు)**

మొదట, సామంత రాజుల యొక్కయు, సామ్రాజ్య ఏలికల యొక్కయు విలాపాన్ని మనం చూస్తాం:

> దానితో వ్యభిచారముచేసి సుఖభోగములను అనుభవించిన భూరాజులు దాని బాధ చూచి భయాక్రాంతులై దూరమున నిలువబడి దాని దహనధూమమును చూచునప్పుడు దాని విషయమై రొమ్ము కొట్టుకొనుచు ఏడ్చుచు –అయ్యో, అయ్యో,[27] బబులోను మహాపట్టణమా, బలమైన పట్టణమా, ఒక్క గడియలోనే నీకు తీర్పు[28] వచ్చెను గదా అని చెప్పుకొందురు (9, 10 వచనాలు).

వీరు 17:2లో చెప్పబడిన రాజులే, రోము యొక్క నాశనంలో పాలుపొందే (17:16) ఆ పదిమంది రాజులే (17:12) అయ్యుండవచ్చు. (ఒకడు ఒక కార్యాన్ని జరిగించి తరువాత దాని పర్యవసానాల విషయమై అతడు దుఃఖించడం అసహజం కానక్కరలేదు 2 కొరింథీయులకు 7:10బి చూడు.) "ఏడ్చుట," "విలపించుట" అనే మాటలు మౌన వేదనను సూచించవు, కాని ఏడ్చుచు ఆ రాజులు రొమ్ము కొట్టుకున్నట్టు సూచిస్తుంది.

ఏడ్చినవారు రోము విషయం కంటెను తమ సొంత నష్టం కొరకు బహుగా ఏడ్చారు. తమ ఏలుబడికి క్రింద నిలిచిన అధికార అమరిక పోయినందుకు సామంత రాజులు ఏడ్చారు. రోము కూలిపోయిన సమయంలో "లోకవ్యాప్తంగా కారణం తెలియని దిగులు, కలత ఉండినట్టు" Rubel Shelly గుర్తించాడు.[29]

ఆ రాజులను గూర్చి ఒక్క విషయం విశేష వివరంగా చెప్పబడింది: వారు ఏడ్చుచు భయాక్రాంతులై "దూరమున నిలువబడి యున్నారు." మహా వేశ్యతో సన్నిహిత సంబంధాన్ని వారు ఒకప్పుడు వెదికారు; అయితే యిప్పుడు వారు "దూరమున నిలుచున్నారు." దాన్ని తప్పించడానికి వారు పరుగెత్తలేదు. వారు అగ్నిమీద నీళ్లు పోసినవారు కారు; తన వస్త్రములతో మంటలనార్ప చూచినవారు కారు. దానికి మారుగా, వారు "దూరమున నిలిచియున్నారు." "తమ కొరకు మాత్రమే జీవించినవారు ఆలాగే చనిపోతారు."

**వస్తువులు అమ్మువారు (11–17ఎ వచనాలు)**

"ఆ పట్టణముచేత ధనవంతులైన" సరకుల వర్తకులు తరువాత చిత్రింపబడ్డారు (15 వ.). "వర్తకులు యేడ్చుచు, తమ సరకులను ఇకమీదట ఎవడును కొనడని వెలవెలపోయారు" (11 వ.). వారి మహా పెద్ద వ్యాపార భాగస్వామిని కోల్పోయారు, వారు ఆర్థిక నాశనాన్ని ఎదుర్కొన్నారు. [Ostia] ఓస్టియా యొద్ద ఓడ ఉపరితలం మీద

నిలిచి, తమ సరకులు దాచబడిన స్థలాల్లో మురిగిపోతున్నట్టుండగా, తూర్పువైపుకు ముఖాన్ని త్రిప్పి రోమునుండి పొగ బయలువెడలుతుండగా,[30] వీరు దానివైపు చూస్తున్నట్టు ఊహించగలను.

ఆ సరకుల యొక్క జాబితా వ్యాపారి నిలుపుకునే విధానంలో 12, 13 వచనాల్లో కన్పిస్తుంది:

> ... బంగారు వెండి రత్నములు ముత్యములు సన్నపు నారబట్టలు ఊదారంగుబట్టలు పట్టుబట్టలు రక్తవర్ణపుబట్టలు మొదలైన సరకులను, ప్రతివిధమైన దబ్బ్రమానును ప్రతివిధమైన దంతపు వస్తువులను, మిక్కిలి విలువగల కఱ్ఱ యిత్తడి యినుము చలువ రాళ్లు మొదలైనవాటితో చేయబడిన ప్రతివిధమైన వస్తువులను, దాల్చినిచెక్క ఓమము ధూపద్రవ్యములు అత్తరు సాంబ్రాణి ద్రాక్షారసము నూనె మెత్తనిపిండి గోధుమలు పశువులు గొఱ్ఱెలు మొదలగువాటిని, గుఱ్ఱములను రథములను దాసులను మనుష్యుల ప్రాణములను.

పేర్కొనబడిన సరకులు ఏడు తరగతులకు చెందినవి: (1) ప్రశస్తమైన లోహములు రాళ్లు, (2) రమ్యమైన వస్త్రాలు, (3) వెలగల కొయ్య, (4) విలువైన సుగంధ ద్రవ్యాలు, (5) ఇతర దేశాల్లో లభ్యమయ్యే ఆహార వస్తువులు, (6) ఖరీదైన ఆస్తి, మరియు (7) మానవ ఆస్తి. "సాహిత్యమంతటిలో ఐశ్వర్యము గల వర్తకపు నాగరికతకు యిది బహు తేటైన ప్రాచీన చిత్రాలలో ఒకటి" అని Frank Pack పిలిచాడు.[31]

రాజులవలె వర్తకులును "దూరముగా" నిలిచారు. రాజులవలెనే వారు అలా చేయడానికి "దాని బాధను చూచి భయాక్రాంతులైయుండడమే" కారణం – వారు దగ్గరకు వెళ్లితే దాని తీర్పును వారు పంచుకోవలసి వస్తుందని వారి భయం. క్షేమకరమైన దూరములో వారు నిలిచి, "–అయ్యో, అయ్యో, సన్నపు నారబట్టలను ధూమ్రరక్తవర్ణపు వస్త్రములను ధరించుకొని, బంగారముతోను రత్నములతోను ముత్యములతోను అలంకరింపబడిన పట్టణమా, యింత ఐశ్వర్యము ఒక్క గడియలోనే పాడైపోయెనే అని చెప్పుకొనుచు ..." (16 వ.). అధికారం పోయిందని రాజులు అక్కర కలిగియుంటే, లాభాలు పోయాయని వర్తకులు వేదనపడుతున్నారు.

### సముద్రము మీద పని చేయువారు (17బి–19 వచనాలు)

విలపించే మూడవ తెగవారు తమ స్థితిని కోల్పోయినందుకు భయపడుతున్నారు; రోము యొక్క పతనం వారి ఉద్యోగాలను యిరకాటంలో ఉంచుతోంది: "ప్రతి నావికుడును,[32] ఎక్కడికైనను సబురుచేయు ప్రతివాడును,[33] ఓడవారును, సముద్రము మీద పనిచేసి జీవనము చేయువారందరును దూరముగా నిలిచి ..." (17 వ.). సముద్రంవలన జీవనం చేసేవారిలో ఓడలు నిర్మించేవారు, చేపలు పట్టేవారు, ముత్యాలను వెదకేవారు, మరియు యితరులు చేరియుంటారు.

> వారందరును దూరముగా నిలిచి దాని దహన ధూమమును చూచి "–ఈ మహా పట్టణముతో[34] సమానమైనదేది" అని చెప్పుకొనుచు కేకలువేసి తమ తలలమీద[35]

> దుమ్ము పోసికొని యేడ్చుచు దుఃఖించుచు "-అయ్యో, అయ్యో, ఆ మహాపట్టణము; అందులో సముద్రముమీద ఓడలుగలవారందరు, దానియందలి అధిక వ్యయముచేత ధనవంతులైరి; అది ఒక్క గడియలో పాడైపోయెనే అని చెప్పుకొనుచు కేకలు వేయుచుండిరి" (18, 19 వ.).

రోముతో సంబంధం పెట్టుకొనినందున లాభం గడించినవారికి ఈ మూడు గుంపులవారు ప్రతినిధులుగా ఉన్నారు (13:15, 16) - ప్రాథమికంగా క్రైస్తవులు తప్ప ప్రతి ఒక్కరు. రోము కూలిపోయినప్పుడు, లోకంలో ఉండే ప్రతి ఒక్కరికి తెలుస్తుంది.

## దీపాలు శాశ్వతంగా ఆరిపోతాయి (18:20-24)

చివరిగా, దేవుడు దీపాలను ఆర్పివేసినప్పుడు, అవి శాశ్వతంగా ఆరిపోతాయి.

**ఆనందించడం (20 వ.)**

సముద్రం మీద పని కలిగియున్నవారు ఏడుస్తుండగా, గుర్తు తెలియని ఒక స్వరం[36] పలికింది: "పరలోకమా, పరిశుద్ధులారా, అపొస్తలులారా, ప్రవక్తలారా, దానిగూర్చి ఆనందించుడి, ఏలయనగా దానిచేత మీకు కలిగిన తీర్పుకు ప్రతిగా దేవుడు ఆ పట్టణమునకు తీర్పు తీర్చియున్నాడు" (20 వ.) "పరిశుద్ధులు," "అపొస్తలులు," "ప్రవక్తలు" తమ విశ్వాసము నిమిత్తము చనిపోయిన క్రైస్తవులను సూచిస్తున్నారు. (ప్రకటన వ్రాయబడే సమయానికి యోహాను తప్ప తక్కిన అపొస్తలులందరు చనిపోయినట్టు దైవ ప్రేరేపితం కాని పారంపర్యమంటుంది.) "ఎందాక?" అనే హతసాక్షుల కేకకు చివరిగా జవాబు లభించింది (6:9-11).

"మీకు కలిగిన తీర్పుకు ప్రతిగా" అని తర్జుమా చేయబడిన ప్రయోగం ఆది భాషలో కష్టంగా ఉంటుంది, కాని క్రింద కోర్టు (రోము) యొక్క తీర్పును హైకోర్టు (దేవుడు) మార్చివేసినట్టున్నాడు. క్రైస్తవుల మీద రోము తీర్చిన తీర్పును యిప్పుడు దేవుడు దాని మీదికి పంపాడు.[37]

**సర్వ నాశనం చేయు (21-23ఎ, బి వచనాలు)**

రోముకు వ్యతిరేకమైన దేవుని తీర్పు సింబాలిక్ కార్యములో ప్రదర్శింపబడింది: "బలిష్ఠుడైన యొక దూత[38] గొప్ప తిరుగటి రాతివంటి రాయి యెత్తి సముద్రములో పడవేసి" (21ఎ వ.). "గొప్ప తిరుగటి రాయి" అంటే జంతువులచే త్రిప్పబడే గానుగ రాయి అయ్యుంటుంది. కొన్ని టన్నుల బరువుంటే ఆ రాతిని ఎత్తి పడవేయడానికి నిజంగా గొప్ప బలశాలియైయుండాలి! దూత ఆ రాతిని "ఎత్తి సముద్రములో పడవేసి,[39] - 'ఈలాగు మహాపట్టణమైన బబులోను వేగముగా పడద్రోయబడి ఇక ఎన్నటికిని కనబడకపోవును' " అని చెప్పాడు (21బి వ.).

దృశ్యము హృదయాన్ని కరిగించేదై ఉంది. (పేజీ 34 చూడు.) దూత ఆ రాతిని

ఎత్తిన తోడనే, అతని గొప్ప కండరాలు తిరిగాయి. ఆ రాయి గాలిలో గుండా దూసుకొని వెళ్లుతూ, నీళ్లు ఎత్తుగా చిందేలా సముద్రములోనికి పడవేయబడింది.

> ఆ రాయి నిశ్శబ్దంగాను, మార్చ సాధ్యపడనిదిగాను, నిత్యము మరువబడిన స్థితిలో నిత్యము సంతోషము లేకుండునట్లు పడద్రోయబడింది. చేపలు, శీతల రక్తం కలిగినవి దానితో ఆడుకోవచ్చు; కాంతి విహీనంగా ఉన్న లోతుల్లో చీకటిలో ఎదిగే శాకములు దాన్ని అంటుకొనియుండవచ్చు; కాని మానవ నేత్రము యికనెన్నటికి దాన్ని కానదు.[40]

ఉపరితలంలో, రాతివేతవలన కలిగిన సందడి సద్దణగింది, సముద్రము నెమ్మళించింది, ఆ రాయి యికను ఎన్నటికి లేదన్నట్టు అయిపోయింది. ఆలాగున మార్చ సాధ్యపడనిదిగా రోము యొక్క పతనం చిత్రింపబడింది. "ఉజ్జీవింపజేయబడిన రోమా సామ్రాజ్యమును" గూర్చి ఉద్రేకవాదులు మాట్లాడతారు, కాని ప్రకటనలో ఆలాటి భావనను గూర్చి ఏ హింటూ ఇవ్వలేదు. లోక సామ్రాజ్యంగా రోముకు ఉన్న అధికారం సంపూర్ణంగా కూలిపోయింది.

మనం ఈ పాయింటును పోగొట్టుకొనకుండునట్లు, "ఇక ఎన్నటికిని" అనే ప్రయోగం 21వ వచనం ఉపయోగిస్తుంది. 22, 23 వచనాలలో యింకా అయిదు సార్లు[41] ఈ ప్రయోగం చేయబడింది. గ్రీకులో "not ... any longer" అనే ఇంగ్లీషుకంటె యింకా బలంగా ఉంది. *(Ou me)* డబల్ నెగెటివ్ *eti* చేత బలపరచబడినదై ("any longer" అని తర్జుమా చేయబడింది). ఇదే గ్రీకు విధానంలో చెప్పాలంటే, "ఎన్నటికి, ఎన్న టెన్నటికిని!" నేడు, విపత్తు కొట్టినప్పుడు "అది బాగవ్వుదనుకొంటూ" మనలను మనం ఆదరించుకొంటాం. ఏదియెలాగున్నా, రోము విషయంలో మాత్రం, పరిస్థితి ఎన్నడూ మెరుగుపడదు అని లేఖనం అంటుంది. అది కూలినప్పుడు *శాశ్వతంగా* కూలిపోతుంది.

ఇకను ఎన్నటికి రోములో మధుర సంగీతం వినిపించదు: "కావున వైణికుల యొక్కయు గాయకులయొక్కయు,[42] పిల్లనగ్రోవి ఊదువారియొక్కయు బూరలు ఊదువారి యొక్కయు శబ్దము ఇక ఎన్నడును నీలో వినబడదు" (22ఎ వ.). మానవ యంత్రముల శబ్దము యికను వినిపించదు: "మరి ఏ శిల్పమైన చేయు శిల్పి ఎవడును నీలో ఎంత మాత్రమును కనబడదు, తిరుగటి ధ్వని యిక ఎన్నడును నీలో వినబడదు" (22బి వ.). రోము యొక్క వీధులు శాశ్వతంగా చీకటిమయమైయుంటాయి: "దీపపు వెలుగు నీలో ఇకను ప్రకాశింపనే ప్రకాశింపదు" (23ఎ వ.).[43] ఆనంద ఉల్లాస నాదం నిరంతరం ఆపివేయబడింది: "పెండ్లి కుమారుని స్వరము పెండ్లి కుమార్తె స్వరము నీలో ఇక ఎన్నడును వినబడదు" (23బి వ.). నిశ్శబ్దము అంధకారము ఏలుబడి చేస్తూ ఉంటాయి – శాశ్వత నిశ్శబ్దం, శాశ్వత అంధకారం.[44]

#### కారణాలు (23సి, 24 వచనాలు)

రోము ఎందుకు సర్వ నాశనానికి నిర్ణయించబడిందో వివరించుతూ దూత ముగిస్తాడు. తొలుత అతడిట్లన్నాడు, "నీ వర్తకులు భూమిమీద గొప్ప ప్రభువులైయుండిరి" (23సి వ.). గొప్పతనమే పాప భూయిష్టమయ్యింది కాదు. గనుక ఈ ప్రతిపాదనను

అధ్యాయమంతటి వెలుగులో చదవాలి. ఇతరులపట్ల ఏ అక్కరయు కనపరచకుండ, ధన సంపాదనకై ఏ పనినైనా రోము యొక్క వర్తకులు చేయ తెగించారు. రెండవది, "జనములన్నియు రోము యొక్క మాయ మంత్రములచేత మోసగించబడ్డారు" (23వ వ.); చక్రవర్తి ఆరాధనలోనికి జనములు తన్ను వెంబడించులాగున రోము చెరిపివేసింది. అతి ప్రాముఖ్యమైన మూడవ హేతువు చివరికి మిగల్చబడింది: "మరియు ప్రవక్తల యొక్కయు, పరిశుద్ధులయొక్కయు భూమిమీద వధింపబడినవారందరి యొక్కయు రక్తము ఆ పట్టణములో కనబడెను" (24 వ.) రోము వీధులలో గుండా నిష్కపటుల యొక్కయు భక్తుల యొక్కయు రక్తం ప్రవహించింది.

## ముగింపు

నేను ముగిస్తుండగా, రోము ఎలా కూలిపోయిందో స్పష్టమైన వివరాలు యివ్వడం 18వ అధ్యాయంలో దేవుని ఉద్దేశం కాదు. లేదా కూలిపోయిన పిమ్మట అది ఎలా కన్పిస్తుందో వర్ణించడం కూడా దాని ఉద్దేశం కాదు. అధ్యాయం యొక్క ఆది అంతములలో, పట్టణం విడువబడినదై అడవి జంతువులకు నిలయమైనట్టుగాను చిత్రింపబడింది గాని వేరే చోట అది కాల్చబడుతున్నట్టు వర్ణింపబడింది (18:9, 18). తరువాత అధ్యాయంలో, "ఆ పట్టణపు పొగ యుగ యుగములు పైకి లేచును" (19:3) అని చెప్పబడుతుంది. మానక కాలుతూ ఉండే గుట్ట ఏ గొప్ప జీవ జంతువుకైన తగిన ఉనికిపట్టుగా ఉండదు. వర్ణనలు మనం సింబాలిక్‌గానే తప్ప అక్షరార్థంగా తీసికొనకూడదు.

ప్రాచీన బబులోనుకు సంబంధించిన ప్రవచనములు కడకు ఎలా అక్షరార్థంగా నెరవేర్చబడ్డాయో వర్ణించాను, కాని ఆ ప్రవచనాలు సహితం దాని పతనమనే వాస్తవంతో ఎక్కువ అక్కర కలిగియున్నవే గాని వివరాలతో కాదు. మాదీయ పారసీకులు తీసికొన్నప్పుడు బబులోను పడిపోయింది. అయినా అనేక సంవత్సరాలుగా అది రమ్యమైన పట్టణంగానే కొనసాగింది. రెండువందల సంవత్సరాల అనంతరం, మహా అలెగ్జాండరు బబులోనును తన "గృహమునకు దూరముగానున్న గృహంగా" చేసికొన్నాడు; తాను చనిపోయేటప్పుడు అతడు అక్కడున్నాడు. యెషయా మరియు యితరులచేతను వాడబడిన సింబాలిజం బబులోను యొక్క కట్ట కడపటి దురవస్థకు సంబంధించింది కాదు గాని, సార్వత్రికమైన అధికారంగా ఉన్న బబులోను యొక్క దినములు లెక్కింపబడినట్టు ఉద్రేకం కలిగించేలా అవి ప్రకటించబడ్డాయి.

ఆలాగే, 18వ అధ్యాయంలోని రోము యొక్క దుఃఖ సహితమైన దృశ్యాలు తీయబడిన ఫోటోలులా ఆలోచింపకూడదు. నేటికిని రోమా పట్టణం ఉనికిలోనే ఉంది; అది ఇటలీకి సందడి చేసే రాజధాని నగరుగానే ఉంది. ఏదియెలాగున్నా, ఆ మెట్రోపోలిస్‌కు మధ్యలో రోము యొక్క సభా మందిరపు నిశ్శబ్దపు శిథిలాలు యింకా నిలిచే ఉన్నాయి – ప్రాచీన చరిత్రయందు అభిలాషగలవారు వాటిని సందర్శిస్తునే ఉంటారు – నాశనం ముందు ఉందని దేవుడు అన్నట్టయితే, నీవు దాన్ని లెక్కపెట్టుకోవచ్చునంటూ ఉద్రేకం కలిగించేలా అవి గుర్తుచేస్తాయి!

రోము పట్టణానికి అక్షరార్థంగా ఏమి జరిగిందని కొందరు ఆశ్చర్యపడవచ్చు.

> దేవుడు అనేక తీర్పులవలెనే, వాస్తవంగా నెరవేర్పు నెమ్మదిగా వస్తుంది గాని చివరికి తటాలున వస్తుంది. శతాబ్దాల తరబడి రోము క్షీణించిపోయింది, దిగజారింది నైతిక విషం దాని జీవితాన్నంతటిని పాడుచేసింది. క్రీ.శ. 410 ఆగస్టులో ఒక వినాశనకరమైన వారంలో, ఉత్తరాదినున్న గోల్‌వారైన బహు జన సమూహముతో అలారిక్ రోమును కొల్లగొట్టి పనికిరానిదిగా చేశాడు.[45]
>
> 455లో రెండు వారాలపాటు వండల్స్ పట్టణాన్ని కొల్లగొట్టారు. 476లో, Odoacer అనే జర్మని ప్రధానుడు చివరి చక్రవర్తిని దించివేసి, సామ్రాజ్యమనే సమాధిపెట్టికి మేకులు కొట్టాడు.[46]

రోము కూలిపోతుందని దేవుడు తెలిపాడు – అది కూలిపోయింది.

ప్రకటన 18లోని హెచ్చరిక కేవలం రోముకు మాత్రమే ఉద్దేశింపబడింది కాదు; ప్రభువును ఎదిరించేవారికందరికి చెందింది: ఈ అధ్యాయం ప్రతి జనమునకును హెచ్చరికయే.[47] "ఆకాశమునంటునంతగా మన 'పాపాలు' ఎంత ముందుగా చేరు కుంటాయి?" అక్కరగల ప్రతి పౌరుడు తనను తాను అడుగుకొనవలసియుంది. "నీతి జనములు ఘనతకెక్కుటకు కారణము పాపము ప్రజలకు అవమానము తెచ్చును" అని బైబిలు అంటుంది (సామెతలు 14:34). పట్టణాలకు, పొరుగుచోట్లకు, సమాజాలకు, మానవతావాదపు కేంద్రాలకు కూడ ఈ అధ్యాయం హెచ్చరికగా ఉంటుంది – దేవుడు లేకుండ జీవించగలనని తలంచుకునే ప్రతివానికి, ఎవనికైనా హెచ్చరికయే.

18వ అధ్యాయంనుండి ఎక్కువ లాభం పొందగోరితే, దాన్ని మనకు వర్తింప జేసికొందాం. మనము దేవుని త్రాసులో తూయబడినప్పుడు, మనం తక్కువగానున్నట్టు కనబడే అవకాశం లేదా?

దేవుని యొద్దకు తిరుగకపోతే ఆత్మ సంబంధమైన విపత్తు వేచియుందా? అవును. పాపము పట్ల దేవుడు తీక్షణంగా ఉంటాడనడానికి 18వ అధ్యాయం ఏ సందేహాన్ని మిగల్చలేదు. అందువలన మనకు కూడా సందేహం అవసరం లేదు! ఆత్మ సంబంధమైన అవసరత నీకు ఉంటే, ఆలస్యం చేయవద్దు. ఇప్పుడే దాన్ని తీర్చుకో![48]

## ఉపదేశకులకు, సువార్తికులకు నోట్సు

18వ అధ్యాయాన్ని "బబులోను మరణ వార్త" అని Jim McGuiggan పిలిచాడు.[49] ఇది మంచి శీర్షిక మరియు చర్చనీయాంశమైయుంది. న్యూస్ పేపర్ ఆఫీసులో "the morgue" అనే డిపార్టుమెంట్ ఉంది. (ఇతర ఫైల్స్‌లో) ఇంకా బ్రదికియున్న గొప్పవారి మరణ వార్తలు ముందుగనే వ్రాయబడి ఉంటాయి. ప్రకటన 18 రోము యొక్క మరణ వార్త దేవుని చేతితో ఆ వాస్తవం ముందుగా వ్రాయబడింది.

ఈ అధ్యాయాన్ని అవుట్‌లైన్ చేయడానికి Warren Wiersbe "స్వరము" అనే పదాన్ని ఉపయోగించాడు: (1) శిక్షావిధి స్వరము (1–3 వచనాలు); వేరుపరచిన స్వరము (4–

8 వచనాలు); విలాప స్వరము (9–19 వచనాలు); ఉల్లసించు స్వరము (20–24 వచనాలు). Owen Crouch ఈ అధ్యాయాన్ని "వినాశనపు ప్రకటన" అని పిలిచాడు; పరలోకమునుండి ప్రకటనలు (1–8, 20–24 వచనాలు), తరువాత భూమిమీదనుండి ప్రకటనలు (9–19 వచనాలు).

ఈ అధ్యాయానికి సాధ్యమైన యితర పేర్లు ఈ క్రింద యివ్వబడ్డాయి: "వైభవముగానుండిన రోము"; "గర్వము యొక్క పతనం"; "అధికారము యొక్క శిక్ష"; "వినాశనముకొరకే నిర్ణయింపబడింది"; "వారెంత పెద్దవారైయుంటే"; "సాతాను యొక్క విలాపముల గ్రంథము."

---

సూచనలు

[1]Bruce M. Metzger, *Breaking the Code: Understanding the Book of Revelation* (Nashville: Abingdon Press, 1993), 85. [2]Daniel Russell, *Preaching the Apocalypse* (New York: Abingdon Press, 1935), 206. [3]Michael Wilcock, *I Saw Heaven Opened: The Message of Revelation,* The Bible Speaks Today Series (Downers Grove, Ill.: Intervarsity Press, 1975), 166. [4]దేవదూతకు అధికారమున్నట్టు ప్రకటనలో చెప్పబడిన కొన్ని భాగాలలో యిది ఒకటి. దూతకు ప్రకటనలో గొప్ప ప్రాముఖ్యత ఉంది; అది అధికారంతో పలుకబడిన సంగతి యోహానుకును, అతని పాఠకులకును తెలియవలసియుంది. [5]నిర్గమకాండము 34:29–35; కీర్తన 104:2; యెహెజ్కేలు 43:1–5; 1 తిమోతి 6:16లను చూడు. [6]యెషయా 21:9 చూడు. [7]Metzger, 87. [8]తరువాత, 8వ వచనంలో, రోము యొక్క నాశనాన్ని గూర్చి మాట్లాడడానికి భవిష్యత్కాలము ఉపయోగించబడింది. అది ప్రస్తుత కాలంలో జరిగినట్టే అనిపిస్తుంది; ఎందుకంటె దాన్ని జరిగించే ఏజెంట్లు వారి స్థానంలో నిలిచున్నారు. అయితే వాస్తవపు సంభవం యింకను భవిష్యత్తులో ఉంది. [9]ఇక్కడ ఉపయోగింపబడిన గ్రీకు పదం యొక్క ప్రాథమిక అర్థం "చెరసాల" "hold" లేక "పంజరం" (KJV చూడు). దీనికి సమాంతరమైన లేఖన భాగంలో "నివాస స్థలమునకు" పర్యాయ పదంగా ఉపయోగింపబడింది. [10]ప్రకటనలో తరచుగా జరుగుతున్నట్టు, పాత నిబంధన అలంకారం ఉపయోగింపబడుతుంది. పాత నిబంధనలో అపవిత్రమైన పక్షులు అనేదానికి నియమం ఉంది (లేవీయకాండము 11). "అపవిత్రమైన" పక్షులు ప్రాథమికంగా, ఎరయైయుండేవి.

[11]వచనం 2బి ని యెషయా 13:20–22; 34:10–15; యిర్మీయా 51:37లతో పోల్చు. [12]J. W. Roberts, *The Revelation to John (The Apocalypse)*, The Living Word Commentary Series (Austin, Tex.: Sweet Publishing Co., 1974), 146. [13]William Barclay, *The Revelation of John,* vol. 2, rev. ed., The Daily Study Bible Series (Philadelphia: Westminster Press, 1976), 151. [14]Roberts, 146. [15]Merrill C. Tenney, *Proclaiming the New Testament: The Book of Revelation* (Grand Rapids, Mich.: Baker Book House, 1963), 90. [16]"Passion" అని యిక్కడ తర్జుమా చేయబడిన గ్రీకు పదాన్ని "wrath" అని కూడా తర్జుమా చేయవచ్చు (KJV చూడు). [17]ఆది భాషలో, అక్షరార్థంగా ఈ ప్రయోగం "the *power* of her luxury" అని ఉంటుంది. [18]G. B. Caird, *A Commentary on the Revelation of St. John the Divine* (London: Adam & Charles Black, 1966), 223. [19]దేవుని పక్షంగా మాట్లాడిన స్వరం ("నా ప్రజలారా" అనే ప్రయోగాన్ని గమనించు), అయితే విదితంగా దేవుడు కాదు ఎందుకంటె దేవుడు ప్రథమ పురుషలో 5 వచనంలో పలుకబడ్డాడు. మాట్లాడినది క్రీస్తు అని కొందరు ఊహించారు. [20]పగతీర్చుకొన వచ్చిన ఏజెంట్లను లేఖనం గుర్తించలేదు. బబులోను (రోము) పతనానికి (17:16) – ఎవరు కారకుడని 17వ అధ్యాయం చెప్పిందో – ఈ మాటలు ఆ వ్యక్తికి సంబోధింప చేయబడియుండవచ్చు – పగ తీర్చుకొనే దూతలకు ఆ మాటలు పలుకబడియుండవచ్చు.

[21]ఏ పాత్రను జనములను మత్తులనుగా చేయడానికి ఉపయోగించిందో, అదే పాత్రలో దేవుని ఉగ్రత శిక్షగా రోముకు త్రాగనిచ్చుట సముచితముగా ఉంటుంది. [22]I. T. Beckwith, *The Apocalypse of John,* 715. Quoted

in Robert Mounce, *The Book of Revelation,* The New International Commentary on the New Testament Series (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1977), 325. "రెండంతలు" అనేది కొన్నిసార్లు నకిలీ అనే భావంతో ఉపయోగించబడుతుంది. ... అంటే వారిద్దరు ప్రాథమికంగా ఒకటైయుంటారు. [23]వచనం 7ఎ ని యిర్మీయా 50:29 తరువాత భాగంతో పోల్చి చూడు. [24]"మరణము" అనే మాటకు బదులు గ్రీకు పదం యిక్కడ వాడబడింది. కొన్ని తర్జుమాల్లో "మరణము" అని ఉంది (KJV చూడు). అది "తెగులు" అనే అర్థం కూడ కావచ్చు. ప్రకటన, 1వ పుస్తకంలో "యిక్కడ ఘటసర్పాలుంటాయి!" అనే పాఠంలో "ఒకటి" అనే అంకెమీద సింబాలిజం నోట్సు చూడు. [25]ఈ ప్రయోగాన్ని, 47:9లోని దాన్ని పోల్చి చూడు. [26](యెహెజ్కేలు 27) తూరుపై యెహెజ్కేలు విలాపాన్ని 9నుండి 19 వచనాలవరకు పోల్చి చూడు. [27]"మేల్కొలుపు–దేవుని పిలుపు" అని ప్రకటన, పుస్తకం 3లో కన్పించే "అయ్యో" అనే మాటపై కామెంట్లను చూడు. కొన్ని తర్జుమాల్లో "alas" అని యిక్కడ ఉంది. (KJV చూడు) ఇతర స్థలాల్లో "woe" అని తర్జుమా చేయబడినది అదే మాట. ఇక్కడను 16, 19 వచనాల్లోను రెండుసార్లు తిరిగి చెప్పబడింది. నొక్కి పలకడం కొరకు. [28]"నీ తీర్పు" అంటే "నీవు పొందదగిన తీర్పు" నీ మీదికి నీవు తెచ్చుకున్న తీర్పు అని ఈ ప్రయోగం గుప్తం చేయబడింది. [29]Rubel Shelly, *The Lamb and His Enemies: Understanding the Book of Revelation* (Nashville: 20th Century Christian Foundation, 1983), 99. [30]"Merchandise" అని కొన్ని తర్జుమాల్లో ఉంది. (KJV చూడు), కాని "cargoes" అనేది అక్షరార్థమైన తర్జుమా.

[31]Frank Pack, *Revelation*, Part 2, The Living Word Series (Austin Tex.: R. B. Sweet Co., 1965), 37. [32]"Shipmaster" అని తర్జుమా చేయబడిన గ్రీకు పదం ఓడ నావికులు; ఓడ నడిపించేవారిని సూచిస్తుంది కాని ఓడ యాజమానులకు కాదు. [33]"Everyone sailing to a place" అనేది ఆది భాషలో ప్రయాణికులకు తోడు సరకులను, యితరులను వెంబడించినవారిని చేర్చుతుంది. [34]ఈ ప్రశ్నను యెహెజ్కేలు 27:32బితో పోల్చు. [35]తలల మీద ధూళి పోసికొనడమనేది దుఃఖిస్తున్నారనేదానికి ప్రాచీన సింబల్ అయ్యింది (యెహెజ్కేలు 27:30 చూడు). అది వస్త్రములను చించుకొనుటతో సమానం. ఈ సింబల్స్‌ను వాడం కాని, కొన్ని సమాజాలలో దుఃఖంను చాటు పద్ధతులున్నాయి. (నల్ల బాడ్జి లాంటివి; గోనెపట్ట కట్టుకొనడం కొన్ని సమాజాల్లోలాంటిది.) [36]ఈ మాటలు seamenచే పలుకబడినట్టు కొన్ని తర్జుమాల రూపం కన్పిస్తుంది, అయితే ఈ మాటలు వారికి సంబంధించినట్టు లేవు. [37]ఈలాటి తీర్పుకు పాత నిబంధన ఉదాహరణ, ద్వితీయోపదేశకాండము 19:16–21లో చూడు. [38]ఇతడు మూడవ "బలిష్ఠుడైన దూత" (5:2; 10:1 చూడు). [39]ఈ కార్యాన్ని యిర్మీయా 51:59–64తో సంబంధం కలిగియున్న సంభవంతో పోల్చు; మార్కు 9:42 కూడ చూడు. [40]Russell, 211.

[41]ఈ ప్రయోగం *6* సార్లు కన్పిస్తుందనే వాస్తవంలో ఏదైనా సింబాలిక్ అర్థమున్నట్టయితే, అది విఫలమయ్యిందనే ఐడియా కావచ్చు. "6" అనే అంకెయొక్క సింబాలిక్ ప్రాముఖ్యత కొరకు, ప్రకటన, పుస్తకం 1లో, "ఇక్కడ ఘటసర్పాలుంటాయి!" అనే పాఠంలో చూడు. [42]"Musician" అని తర్జుమా చేయబడిన గ్రీకు మాటకు "సంగీత విద్వాంసులనే అర్థం" గాయకులకు యిది సూచించవచ్చు. సందర్భంలో యిది అలా కావచ్చు. RSVలో "minstrels" అని ఉంది. [43]రోముకు వీధి దీపాలు ఉన్నాయో లేదో మనకు తెలియదు. అయితే ధనవంతుల యిండ్లు ప్రకాశవంతంగా వెలుగుతుంటాయి. మధ్య తరగతివారికి వారి దీపాలున్నా, దివిటీలు పట్టుకొని వీధుల్లో తిరగడం సామాన్యమే. [44]22, 23 వచనాలు యెషయా 24:8; యిర్మీయా 25:10; యెహెజ్కేలు 26:13లతో పోల్చి చూడు. ఉద్రేకం కలిగించే భాగాన్ని గొప్పగా పెంచవచ్చు 22, 23 వచనాలు నీవు నివసించే స్థలాన్ని వర్ణించితే, ఎలాగుంటుందో ఊహించు. [45]Metzger, 87. [46]Shelly, 99. [47]అనేకమంది వ్యాఖ్యానకర్తలు U.S.కు వర్తింపజేస్తారు. ఉదాహరణకు, Homer Hailey, *Revelation: An Introduction and Commentary* (Grand Rapids, Mich.: Baker Book House, 1979), 366, 371-72, నీ సొంత దేశానికి వర్తింపజేసికో. [48]నీవు దీన్ని ప్రసంగంగా ఉపయోగించినట్టయితే, నీ శ్రోతల ఆత్మ సంబంధమైన అవసరతలు తీర్చుకోమని చెప్పు, దీనితో సహాయపడే లేఖన భాగాల లిస్టుకొరకు "త్రాచులో తూచగా" అనే పాఠంలోను, "నా ప్రజలారా, మీరు దానిలోనుండి వెలుపలికి రండి" అనేదానిలోను చూడు. [49]Jim McGuiggan, *The Book of Revelation,* Looking Into the Bible Series (Lubbock, Tex.: International Biblical Resources, 1976), 249.

## రివ్యూ మరియు చర్చ కొరకైన ప్రశ్నలు

1. 18వ అధ్యాయంలో రిఫ్లెక్ట్ చేయబడిన నాశనానికి సంబంధించిన పాత నిబంధన లేఖన భాగాలను చదివి ఆలోచించు. మనం చదివిన లేఖన భాగంలో ఆలాటి పదాలు ఎందుకు వాడబడ్డాయని నీవు తలంచుతావు?
2. 2వ వచనంలో దూత భూతకాలాన్ని ఎందుకు వాడాడు? అంటే రోము అప్పటికే అక్షరార్థంగా నాశనమయ్యిందని దాని భావమా?
3. "అపవిత్రమైన" జీవులకు ఆశ్రయంగా మారిన విడిచిపెట్టబడి పాడుబడిన కట్టడాన్ని నీవెక్కడైనా చూచావా (2వ వచనంలోని దృశ్యంలా)?
4. రోము యొక్క నాశనంలో ధనవంతంగా ఉండాలనే కోర్కె వచనం 3లో గుప్తమైయుంది. లాభం సంపాదించుకోవాలనే ప్రయాసలో తప్పు ఏమైనా ఉందా? డబ్బు సంపాదించాలనే ప్రయాస ఎప్పుడు పాపంగా మారుతుంది?
5. "దానికి రెట్టింపు చేయుడి" (6 వ.) అనే ప్రయోగాన్ని, దాని అవకాశమైన అర్థాన్ని చర్చించు. దాని అర్థం ఏమని నీ ఉద్దేశం?
6. "ఒక్క దినమున," "ఒక్క గడియలో" అనే ప్రయోగాలను అక్షరార్థంగానా లేక సింబాలిక్‌గా తీసికొనవలెనా? వాటి సింబాలిక్ ప్రాముఖ్యత ఏమి?
7. రోము పతనంపై ఏడుస్తున్న మూడు తెగలవారు ఎవరు? వారు ఎందుకు ఏడ్చుతున్నారు? వారు "దూరంగా ఎందుకు నిలిచియున్నారు?"
8. తిరుగటి రాతిని దూత సముద్రములో పడవేయుటలో ఉన్న సింబాలిక్ ప్రాముఖ్యత ఏమి?
9. "ఇక ఎన్నడును" అనే ప్రయోగం ఈ అధ్యాయపు చివరి భాగంలో ఎన్నిసార్లు ఉపయోగింపబడింది? ఈ ప్రయోగంలోని ప్రాముఖ్యత ఏమి?
10. 22, 23 వచనాల వర్ణన నీవున్న గ్రామానికి లేక పట్టణానికి వర్తింపజేయి. ఆలాటి పట్టణం గుండా నీవు నడిచి పోయినట్టయితే, నీవేమి తలంచుతావు?
11. రోముకు అక్షరార్థంగా ఏమి సంభవించిందో చర్చించు.
12. 18వ అధ్యాయంనుండి ఏ ప్రాక్టికల్ పాఠాలు మనం నేర్చుకోవాలని నీవు తలంచుతావు?



**బబులోను పతనం (18:9-19)**



ఒక దూత తిరుగటి రాయిని ఎత్తుకొనుట (18:21)